క్లుప్తంగా

బీఆర్‌ఎస్ సమన్వయ కర్తగా సుల్తాన్‌రాజా



జనగామ: జనగామ బీఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయ సమన్వయ కర్తగా డాక్టర్ సుల్తాన్ రాజాను నియమిస్తూ జెడ్పీ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కార్యాలయ వ్యవహారాలతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటనలు, పార్టీ సమావేశాలు, మూడు నియోజక వర్గాలకు సంబంధించిన సమాచార సేకరణ తదితర వ్యవహారాలను డాక్టర్ పర్యవేక్షిస్తూ అదరిని కో ఆర్డినేషన్ చేసుకోవాలని సంపత్ రెడ్డి సూచించారు. అనంతరం సుల్తాన్‌రాజా మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తామని చెప్పారు. అనంతరం డాక్టర్ సుల్తాన్‌రాజాను జెడ్పీ చైర్మన్ శాలువాతో సత్కరించారు.

ప్రత్యేక పూజలు

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. ఉదయం ఆలయ శాశ్వత దాత, మాజీ ధర్మకర్త సంగోజు మోహనాచారి, పుట్ట వెంకట్‌రెడ్డి, శైలజ దంపతుల సమక్షంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యు, చిర్ర నాగరాజు, కుంచాల సంపత్‌రాజు, జంగిటి కుమార్, వేల్పుల గట్టయ్య, సిబ్బంది ఉన్నారు.

నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే సుప్రీం



స్టేషన్‌ఘన్‌పూర్: నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే సుపీరియర్ అని, ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ పలుమార్లు చెప్పారని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఘన్‌పూర్ జెడ్పీటీసీ మారపాక రవి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని మల్లన్నగండి రిజర్వాయర్ కుడికాల్వ పనుల పరిశీలన కార్యక్రమం సందర్భంగా కొందరు బీఆర్‌ఎస్ నాయకులు తమ అనుమతి లేకుండా మా ఫొటోలతో ఉన్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని, కనీసం కార్యక్రమానికి తమకు ఆహ్వానం కూడా లేదని తెలిపారు. తాము ఎల్లప్పుడూ ఎమ్మెల్యే రాజయ్య వెంటే ఉంటామన్నారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, ఎంపీపీలు రేఖగట్టయ్య, సుదర్శన్, సరితబాల రాజు, జఫర్‌గఢ్ జెడ్పీటీసీ బేబీశ్రీనివాస్, ఘన్‌పూర్ సర్పంచ్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



దేవరుప్పుల: టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్, ప్రజాసంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి దామోదర్‌రెడ్డి(చిన్నమడూరు), ప్రజాసంఘాల నాయకులు ఇప్ప వీరారెడ్డి (సింగరాజుపల్లి), కొత్త రామిరెడ్డి(నీర్మాల) ఉన్నారు. ఈ సందర్భంగా వారిని నియోజకవర్గ పార్టీ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణమూర్తి ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి


రాజు


లింగయ్య

చిల్పూరు: దాతలు, భక్తులు, ప్రజల సాయంతో ఆలయ అభివృద్ధికి కృషిచేస్తామని చిల్పూరుగుట్ట శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ నూతన అధ్యక్షుడు నారగోని రాజు, ఉపాధ్యక్షుడు సట్ల లింగయ్య తెలిపారు. మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయ నూతన కమిటీని గురువారం గౌడ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నారగోని రాజు (చిల్పూరుగుట్ట), ఉపాధ్యక్షుడిగా సట్ల లింగయ్య (చిల్పూరు)తోపాటు తదితరులను ఎన్నుకున్నారు.

వేలం ఆదాయం రూ. 25 వేలు..

నూతన కమిటీని ఎన్నుకున్న అనంతరం కొబ్బరి కాయలు, పూజా సామగ్రికి బహిరంగ వేలాన్ని అధ్యక్షుడు రాజు నిర్వహించారు. చిల్పూరుగుట్టకు చెందిన మూల నాగరాజు గౌడ్ రూ. 25 వేలకు దక్కించుకున్నారు.

పరీక్ష ప్యాడ్ల బహూకరణ

జఫర్‌గఢ్: మండలంలోని కూనూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు కోరమండల్ మన గ్రోమోర్ వరంగల్ శాఖ వారు ఉచితంగా ప్యాడ్లను గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా గ్రోమోర్ వరంగల్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీకాంత్‌రావు మాట్లాడారు.

కేసీఆర్ మేధస్సు దేశానికి అవసరం

● ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి


జనగామ: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

జనగామ: స్వరాష్ట్రాన్ని ఎనిమిదేళ్లలో చక్కదిద్ది.. తెలంగాణను అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్ మేధస్సు దేశానికి అవసరమని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. జనగామ పట్టణం ధర్మకంచ 13వ వార్డు అంబేడ్కర్ భవనం హాలులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ముత్తిరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందిస్తూ.. అదే స్పీడుతో అభివృద్ధి సాధిస్తున్న కేసీఆర్.. ప్రధానమంత్రి అయితే ప్రతి రాష్ట్రం తెలంగాణ అవుతుందన్నారు. కేసీఆర్ దేశ రాజకీయాల్లో ముఖ్యభూమిక పోషిస్తే, రాష్ట్రంలో సమర్థుడైన ఆయన వారసుడు కేటీఆర్ ఉన్నాడన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక స్కీంలు, బడ్జెట్, పెట్టుబడులు, ఐటీ రంగం పురోభివృద్ధి ఇలా అనేక కేటగిరీల్లో కేటీఆర్ తన దూన ముద్ర వేసుకుంటున్నాడన్నారు. వృద్ధులు, ఒంటరి, వితంతు, గీత, బీడీ, నేత, దివ్యాంగులు ఇలా అందరికి పింఛన్లు ఇస్తూ భరోసా కల్పిస్తున్న కేసీఆర్, కంటి చూపు బాగుండాలనే సంకల్పంతో రూ.250 కోట్లతో ఉచిత వైద్యం, అద్దాల పంపిణీ చేస్తున్నాడన్నారు. దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు అమలు చేయకుండా, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై పిచ్చి పట్టినట్టుగా మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. కేంద్ర బీజేపీ పెద్దలతో కొట్లాడి, నిధులు తెచ్చిన తర్వాత మాట్లాడాలని చెప్పారు. రాష్ట్రంలో మూడోసారి గులాబీ జెండా ఎగుర వేయబోతున్నామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కమిషనర్ రజిత, కౌన్సిలర్లు చంద్రకళరాజు, మారబోయిన పాండు, మున్సిపల్ మేనేజర్ రాములు, డాక్టర్లు శరత్‌కుమార్, రచాదేవి ఉన్నారు.


చిల్పూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య


తరిగొప్పుల: కంటివెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ

'కంటి వెలుగు' ఆదర్శం కావాలి : ఎమ్మెల్యే రాజయ్య

చిల్పూరు: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'కంటి వెలుగు' కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా నిర్వహించాలని ఎమ్మెల్యే టి.రాజయ్య అన్నారు. మండల పరిధి కొండాపూర్‌లో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ లొడెం రజిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ సరితబాలరాజు, చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకటి రవి, ఎంపీటీసీ అయిలమ్మ, ఉప సర్పంచ్ కంకటి రాజన్న పాల్గొన్నారు. అనంతరం చిన్నపెండ్యాల–తరిగొప్పుల రహదారిలో రోడ్డు మరమ్మతు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవని అన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి

తరిగొప్పుల: దృష్టిలోపం ఉన్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని వినియోగించుకోవాలని ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్‌గౌడ్ అన్నారు. మండలంలోని అక్కరాజుపల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్‌తో కలిసి ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కంటి వెలుగు దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. డాక్టర్లు రవితేజ, అజయ్‌కుమార్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, అక్రమ్, జగదీష్, ఏఎన్‌ంలు రాధిక, ఆసియా బేగం వార్డు సభ్యులు కేశం రమేష్, అంగన్‌వాడీ టీచర్లు రమ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కృషితోనే గ్రామాల అభివృద్ధి


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ కళింగరాజు

జనగామ రూరల్: సీఎం కేసీఆర్ కృషితోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ మేకల కళింగ రాజు అన్నారు. గురువారం మండలంలోని శామీర్‌పేటలో సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో రూ.5కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. నేడు కేసీఆర్ కృషితో పల్లెలు పచ్చని వాతావరణంలో ఉన్నాయన్నారు. ప్రతి గ్రామంలో ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, క్రీడామైదానాల తోపాటు ప్రతీ వార్డులో సీసీ రోడ్లు వేసి అభివృద్ధి చేస్తున్నారన్నారు. సర్పంచ్ టి.స్వరూప, ఏఈ శ్రీనివాస్, వార్డు సభ్యులు సంపత్, ఉప్పలయ్య, వినయ్, రామకృష్ణ, మనోహర్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పాదయాత్ర విజయవంతంపై హర్షం

దేవరుప్పుల: పాలకుర్తి నియోజకవర్గంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పాదయాత్ర విజయవంతం చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకుడు అల్లం ప్రదీప్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి వేర్వేరుగా హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత విధానాలతో విసిగెత్తిన జనం కాంగ్రెస్‌కు నీరాజం పలికేందుకు స్వచ్ఛందంగా తరలివచ్చారని పేర్కొన్నారు. పాలకుర్తి సభతో బేంబేలెత్తి బీఆర్‌ఎస్ నాయకులు అర్ధరహిత విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

'భూములు గుంజుకుంటే ఊరుకునేది లేదు'

చిల్పూరు: మండలంలోని నష్కల్, వంగాలపల్లిలోని 143 సర్వే నంబర్లలోని పేదల భూములను గుంజుకోడానికి ఎవరు ప్రయత్నించినా ఊరుకునేది లేదని బక్క జడ్సన్ అన్నారు. నష్కల్ గ్రామ బస్‌స్టాండ్ వద్ద గురువారం రైతులు చేపట్టిన దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. సమావేశంలో అంకుష్, అనీల్, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంత్రిపై అసత్య ఆరోపణలు సరికాదు


మాట్లాడుతున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు

పాలకుర్తి: ప్రజలకు ఉత్తమ సేవలందిస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై సభలపేరుతో అసత్య ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ మండల నేతలు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ సభ పేరుతో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి మాట్లాడిన తీరు సరిగా లేదన్నారు. 40 సంవత్సరాలుగా ఎంతో నిజాయితీగా పని చేస్తున్న మంత్రి దయాకర్‌రావుపై అవినీతి ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, ఎండి మదార్, వీరమనేని యాకాంతరావు, ముస్కు రాంబాబు, రాఘవరావు, మాచర్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు తగవు


దేవరుప్పుల: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం తగవని బీఆర్‌ఎస్ మండల నాయకుడు పల్లా సుందర్‌రామిరెడ్డి విమర్శించారు. ప్రతిపక్షపార్టీ నేతగా దిగజారేలా మాట్లాడితే చైతన్యవంతులైన పాలకుర్తి ప్రజలు స్వీకరించరని, ఆరు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నా నేటికి అభ్యర్థి దిక్కులేని వారికి ప్రజలు ఎలా నీరాజం పలుకుతారని ఎద్దేవాచేశారు. రాజకీయ ఉనికి కోసం పాటుపడే కాంగ్రెస్‌కు కాలంచెల్లక తప్పదన్నారు.

స్వయంపరిపాలన దినోత్సవం


ఉపాధ్యాయులతో విద్యార్థులు

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం ఉన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. డీఈఓగా సందెల నవ్యశ్రీ, ఎంఈఓగా చల్ల అర్చన, హెచ్‌ఎంగా దీక్షిత వ్యవహరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కరికె ఉర్మిల, హెచ్‌ఎం నిమ్మ రాంరెడ్డి, ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, భాస్కర్, మహేష్, లావణ్య, విద్యార్థులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పారిన నీరు



రఘునాథపల్లి: మండలంలోని అశ్వరావుపల్లి రిజర్వాయర్‌లోని పంగిడి చెరువు తూముగుండా గురువారం నుంచి పొలాలకు నీరు పారుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజయ్యకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల సాక్షి దినపత్రికలో నీరు వెళ్లేలా చర్యలు చేపట్టండి అంటూ కథనం వచ్చింది. విషయాన్ని రైతులతో పాటు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుక వెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే డీఈ రామకృష్ణకు మరమ్మతులు చేపట్టాలంటూ ఆదేశించారు. దీంతో బుధవారం ఐదుగురు గజ ఈతగాళ్లతో మరమ్మతు పనులు చేట్టారు. పనులను కూడా ఎమ్మెల్యే దగ్గరుండి పరిశీలించి కాల్వ ద్వారా నీరు వెళ్లే వరకు అక్కడే ఉన్నారు. జనగామ వ్యవసాయ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నామాల బుచ్చయ్య, సర్పంచ్ సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ దేవేందర్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

పాఠశాలకు తోడ్పాటు


ఆర్థికసాయం అందిస్తున్న వయ్య రవి

దేవరుప్పుల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత తీర్చేలా విద్యావలంటీర్‌కు వేతనంగా వయ్య రాజారాం స్మారకార్థం ఆయన కుమారుడు రవి రూ. 60 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం అంబటి అంజయ్య మాట్లాడుతూ నిరుపేద పిల్లలకు విద్యాలయాలుగా మారిన పాఠశాలకు పూర్వ విద్యార్థి చేయూత పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కొండయ్య, ఉమారాణి ఉన్నారు.

అధికారంలోకి రావడం ఖాయం


జఫర్‌గఢ్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బొజ్జపల్లి సుభాష్


బచ్చన్నపేట: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బేజాడి బీరప్ప

జఫర్‌గఢ్: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని తీగారంలో ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మోసపూరిత పాలన సాగిస్తున్నారన్నారు. నరేంద్రమోదీ ప్రధానిగా దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు తౌటి సురేష్‌గౌడ్, బుర్ర తిరుపతి పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను మరిచిన కడియం

చిల్పూరు: కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలను బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మరిచినట్లు ఉన్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్ అన్నారు. చిన్నపెండ్యాలలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ బాణాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు దిలీప్, అంజిరెడ్డి, సంపత్‌రెడ్డి, అశోక్, వాసు, శ్రీను పాల్గొన్నారు.

జనగామ బిడ్డను ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలి

బచ్చన్నపేట: రాబోయే ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా జనగామ బిడ్డను ఎన్నుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడీ బీరప్ప అన్నారు. ప్రజా గోస –బీజేపీ భరోసాలో భాగంగా మండలంలోని ఇటుకాలపల్లిలో కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి భూములను దోచుకుంటున్నాడని విమర్శించారు. మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్‌ను మళ్లీ గెలిపిస్తే తెలంగాణ మరో శ్రీలంక

కొడకండ్ల: మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్‌ను మరోసారి గెలిపిస్తే తెలంగాణకు శ్రీలంక దుస్థితి పడుతుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు పెదగాని సోమయ్య అన్నారు. మండలకేంద్రంలో శక్తికేంద్ర ఇన్‌చార్జ్ సాయిదుర్గ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లేగ రామ్మోహన్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, సోమన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలు


కలశ ప్రతిమలతో ఆలయానికి వస్తున్న అధికారులు, భక్తులు

బచ్చన్నపేట: ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన కొడవటూర్ శ్రీ సిద్ధేశ్వర దేవాలయంలో బ్రహ్మోత్సవాలను గురువారం సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయలు ఘనంగా ప్రారంభించారు. కలశమును తీసుకొచ్చి ఆలయం ముందు ఉన్న బావి వద్ద మొదటగా గంగ పూజ చేసి, గంగలో పూలు, పత్రి, పసుపు, కుంకుమలను వదిలారు. కలశములో గంగ నీటిని తీసుకవస్తూ ఆలయప్రధాన ద్వారం వద్ద గుమ్మడి కాయలు, కొబ్బరి కాయలను కొట్టారు. అనంతరం గంగా జలంతో ఆలయ గర్భగుడిలో శివలింగాన్ని కడిగి పూలు, గంధంతో అలంకరించి గణపతి పూజ నిర్వహించాచారు. అర్చకులను శాలువాలతో సన్మానం చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు నీల శైలజరమేష్, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, సిబ్బంది రాజేందర్‌రెడ్డి, మధు, క్రాంతి, భాను ప్రకాష్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.కాగా, కల్యాణ ఏర్పాట్లను ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ నాగరాజు, ఎస్సై సృజన్‌కుమార్‌లు పరిశీలించారు.

సీపీఎం నాయకులు కలెక్టర్‌కు క్షమాపణ చెప్పాలి


జనగామ: కలెక్టరేట్ ఆవరణలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు, సంఘం ప్రతినిధులు

జనగామ: జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న కలెక్టర్ శివలింగయ్య దిష్టిబొమ్మను దహనం చేసిన సీపీఎం నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ.. టీఎన్‌జీఓస్, ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌తో పాటు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆవరణలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఖాజాషరీఫ్ మాట్లాడుతూ.. కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్‌గా తన పరిధిలోని ప్రతి విషయాన్ని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారని, డబుల్ బెడ్రూం ఇళ్ల విషయంలో కలెక్టర్‌పై నిందలు మోపడం దారుణమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, కలెక్టరేట్ ఏఓ మన్సూరీ, సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు పెండెల శ్రీనివాస్, రాజు, నదీమ్, శ్రీధర్, గోవర్ధన్‌లాల్, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు రాజేష్, డాక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట..

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట టీఎన్‌జీఓఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎస్.రాజనర్సయ్య, డివిజన్ అధ్యక్షుడు జగదీష్, కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడారు. ఆర్‌ఐ రవీందర్, ఘన్‌పూర్ ఈఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

తరిగొప్పుల: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే కలెక్టర్‌పై సీపీఎం నాయకులు దూషణలు చేయడం బాధాకరమని వెంటనే వారి వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని తహసీల్దార్ హరిప్రసాద్ డిమాండ్ చేశారు. కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య దిష్టిబొమ్మను సీపీఎం నాయకులు దహనం చేయడాన్ని ఖండిస్తూ తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆదేశాల మేరకు గురువారం తహసీల్ ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తమ హక్కుల కోసం ఉద్యమిస్తే ఎవరూ కాదనరని, ఒక ప్రభుత్వ ఉద్యోగి దిష్టిబొమ్మను తగులబెట్టడం బాధాకరమన్నారు. రెవెన్యూ సిబ్బంది రవీందర్,నవీన్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లతో విక్రయిస్తే చర్యలు

దేవరుప్పుల: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఅవుట్లు చేపట్టి విక్రయాలు కొనసాగిస్తే చర్యలు తప్పవని డీఎల్‌పీఓ పార్థసారథి హెచ్చరించారు. గురువారం చిన్నమడూరు శివారు 15, 18, 26 సర్వే నంబర్లలోని సుమారు 24 ఎకరాల వ్యవసాయ భూముల్లో ఎలాంటి అనుమతలు లేకుండా పాంపాండ్స్ ప్లాట్లు చేయగా.. హద్దులను ఆయన పర్యవేక్షణలో తొలగించారు. ఈ విషయమై సదరు భూయజమాని 24 గంటల్లో తగిన అనుమతులకు సిఫారసు చేస్తామని చెప్పడంతో హెచ్చరించి వదిలేశారు. అక్రమ లేఅవుట్ల విషయంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డీఎల్‌పీఓ వెంట ఎంపీడీఓ టి.సురేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

అవార్డుల ప్రదానం


అవార్డు అందుకుంటున్న బ్రహ్మచార్యులు


అవార్డు అందుకుంటున్న రాంప్రసాద్

జనగామ రూరల్/స్టేషన్‌ఘన్‌పూర్: జనగామ బీఎడ్ కళాశాలలో సెకండియర్ చదువుతున్న అజ్మీరా రాంప్రసాద్ జాతీయ సేవారత్న అవార్డు, స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన పురోహితులు, జ్యోతిష్య వాస్తు పండితులు, ఆంజనేయస్వామి ఉపాసకులు నర్సింగోజు బ్రహ్మచార్యులు జ్యోతిష్య రత్న బిరుదు, నంది అవార్డు అందుకున్నారు. కరీంనగర్‌లో బుధవారం రాత్రి అంజలి మీడియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర సరోగసి బోర్డు సభ్యుడు డాక్టర్ హరిరమాదేవి చేతులమీదుగా వీరు అవార్డు స్వీకరించారు.

అలరించిన నృత్య ప్రదర్శన


ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో చండికా అమ్మవారి ప్రతిష్ఠ, మహాశిరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం రాత్రి కళాకారులు ప్రదర్శించిన పేరిణి, కూచిపూడి, భరతనాట్యం అలరించాయి. ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, ఈఓ నండూరి రజనీకుమారి పాల్గొన్నారు. అలాగే మంత్రి క్యాంపు కార్యాలయం ఎదుట ఎర్రబెల్లి చారిటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు.


భోజనం వడ్డిస్తున్న మంత్రి దయాకర్‌రావు

క్రైం కార్నర్

ప్రమాదవశాత్తు కెనాల్‌లో పడి యువకుడి మృతి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రమాదవశాత్తు మండలంలోని ఛాగల్లు శివారులోని దేవాదుల కెనాల్‌లో పడి బానోతు శ్రీను(19) బుధవారం సాయంత్రం మృతి చెందాడు. ఈవిషయం ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం ఒడ్డెగూడేనికి చెందిన బానోతు శ్రీను గ్రామస్తులు, బంధువులతో కలిసి వ్యవసాయ పనుల కోసం ఇటీవల ఛాగల్లుకు వచ్చాడు. ఈక్రమంలో అతడు బుధవారం కాలకృత్యాలు తీర్చుకునేందుకు కెనాల్ వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు అందులో పడి మునిగిపోయాడు. ఎంత వెతికినా దొరక్కపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. గ్రామస్తులు, మత్స్యకారుల సహకారంతో వెతికగా.. గురువారం శ్రీను మృతదేహం లభ్యమైంది. మృతుడి బావ కుర్ర అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

చికిత్స పొందుతూ బాలింత..

లింగాలఘణపురం: మండల కేంద్రానికి చెందిన బోయిని సాయిలు, జయమ్మ కూతురు రేణుక కాన్పుకోసం ఆస్పత్రికి వెళ్లి ఆపరేషన్ అనంతరం మగ బిడ్డకు జన్మనిచ్చి 20 రోజులుగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. రేణుక రెండో కాన్పు కోసం జనగామలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి జనవరి 20న వెళ్లింది. ఆపరేషన్ అనంతరం మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఐదు రోజులు ఆస్పత్రిలోనే ఉంది. మలవిసర్జన సరిగా లేకపోవడంతో పరీక్షించిన వైద్యుడు హైదరాబాద్‌లోని మరో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించాడు. అక్కడ జనవరి 25 మలవిసర్జన కోసం మరో ఆపరేషన్ చేశారు. ఆరోగ్యం మెరుపడినట్లే అయి ఒక్కసారిగా విషమించడంతో గురువారం మృతి చెందింది. తల్లి మృతి చెందడంతో రెండేళ్ల కుమారుడు, పసికందు తల్లిలేని బిడ్డలయ్యారు.

చెరువులో పడి వివాహిత ఆత్మహత్య

పాలకుర్తి టౌన్: మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి సుమలత(33) గురువారం చెరువులో పడి ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తాళ్లపెల్లి యాకయ్యకు ముత్తారం గ్రామానికి చెందిన సుమలతతో పదేళ్ల క్రితం వివాహం జరిగింది. భర్త యాకయ్య బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లో కూలీ పని చేస్తూ కుటంబాన్ని పోషించుకుంటున్నాడు. గురువారం తెల్లవారు జామున చెరువులో పడి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. స్థానికులు, కుటుంబ సభ్యులు గమనించి ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి ఇటుకల చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తాళ్ళ శ్రీకాంత్ తెలిపారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి.సత్యం (S.R) : 8008671692 (పాలకుర్తి)
యం.డి. ఖలీల్ (S.R) : 8179719313 (జనగామ)
జి. రవియాదవ్ (A.C.O) : 9032782191